# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :3౩-00 (కాంప్లిమెంటరీ కాపీ) శనివారం20 జులై2024 పేజీలు : 12

Digital Edition

## అంగ రంగ వైభవంగా రొట్టెల పండుగ

### రాష్ట్ర అభివృద్ధి కోసం ఆరు రొట్టెలను వదలండి

### సీఎం నారా చంద్రబాబు నాయుడు



ప్రజా గొంతుక న్యూస్, డెస్క్::

నెల్లూరులో రొట్టెల పండుగ అంగ రంగ వైభవంగా జరుగుతుంది. దీనికీ జనాలు పెద్ద ఎత్తున హాజరు అవుతున్నారు. దీనికి సుమారు 20 లక్షల మంది హాజరు అవుతారని అంచనా. ఈ రొట్టెల పండుగను రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఈ రొట్టెల పండుగ వద్ద భక్తులతో వీడియో కాన్ఫరెన్స్ ధరసీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు నారాయణ, ఆనం, వేంరెడ్డి, ప్రసంతి రెడ్డి, కోటం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొట్టెల పండుగ నిర్వహణకు 5 కోట్లు నిధులు విడుదల చేసిన ఏపీ సర్కార్. ఈ రొట్టెల పండుగకు అంతర్జాతీయ గుర్తింపు తెస్తానని సీఎం నారా చంద్రబాబునాయుడు తెలిపారు.

## ఢిల్లీలో ధర్నా చేస్తాం

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వైయస్ జగన్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

పల్నాడు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటించారు.వినుకొండలో ఆయన పర్యటన సందర్భంగా భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించారు. వినుకొండలో రషీద్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. రెండు రోజుల క్రితం వైసీపీ కార్యకర్త రషీద్ ను హత్య చేశారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చిన జగన్ ... రషీద్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. హత్య ఎలా జరిగిందో జగన్ రషీద్ తల్లి దండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఏపీలో జరుగుతున దాడుల విషయంలో ప్రధాని మోదీని కలుస్తామన్నారు. త్వరలో ఢిల్లీలో ధర్నా చేస్తామన్నారు.



## కేసీఆర్ హయాంలో

## రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం

జరిగిందనిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ ను జాతీయ పార్టీ అని చెప్పి బీఆర్ఎస్ గా పేరు మార్చి పక్క రాష్ట్రాలతో గొడవలు పెట్టుకున్నారన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రం నుంచి సరైన నిధులు తేలేకపోయారని ఎద్దేవా చేశారు. జిల్లా మంత్రిగా జిల్లా ఉన్నతాధికారుల సమీక్ష సమావేశానికి కరీంనగర్ కు వచ్చిన ఆయన ముందుగా మీడియాతో మాట్లాడుతూ, ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని, ఏడు లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎన్నో అరాచకాలను కేసీఆర్ పాల్పడ్డారని దుయ్యబట్టారు.

ఫోన్ ట్యాపింగ్ తో పాటు ఇరిగేషన్, విద్యుత్ సంస్థల్లో కేసీఆర్ అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే పేకమేడ లాగా కూలిపోతుందన్నారు. రైతుబంధు నిధులను రుణమాఫీ కోసం వాడామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు.

## విద్యా వ్యవస్థలో సరికొత్త విధానం

**3వ తరగతి వరకు అంగన్ వాడీల్లోనే ప్లేస్కూల్ తరహా బోధన**

**4 నుంచి సెమీ రెసిడెన్షియల్స్.. విద్యార్థులకు రవాణా సదుపాయం**

**విద్యావేత్తలతో చర్చించి ప్రణాళికలు రూపొందిచాలని విద్యాశాఖకు ముఖ్యమంత్రి ఆదేశాలు**



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని విద్యా శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ ముఖ్య కారదర్శి బుర్రా వెంకటేశం గారు, ఇతర అధికారులకు సీఎం సూచించారు. ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కు సమాంతరంగా అన్ని చోట్లా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ పై విద్యా శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఎం ఈ మేరకు సూచనలు చేశారు.అంగన్ వాడీలకు సింగిల్ టీచర్చిన్న పిల్లలకు సొంత గ్రామాల్లోనే సౌకర్యవంతంగా ఉండేలా ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంగన్ వాడీలలో ఇప్పుడున్న సిబ్బందికి అదనంగా విద్యా బోధన కోసం ప్రత్యేకంగా ఒక టీచర్ నియమించేలా ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.రెసిడెన్షియల్స్ కు రవాణా సదుపాయం3వ తరగతి వరకు అంగన్ వాడీ ప్లే స్కూల్ లో బోధన తర్వాత విద్యార్థులు 4వతరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కు వెళ్లివచ్చేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలని సీఎం సూచించారు.విద్యావేత్తలతో చర్చించాక పైలట్ ప్రాజెక్టురాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ప్లే స్కూల్, సెమీ రెసిడెన్షియల్ విధానాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయడానికంటే ముందే విద్యా వేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని విద్యా శాఖను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యావేత్తల సూచనలను బట్టి ముందుగా ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు ఉండాలని సీఎం చెప్పారు. సీఎస్ఆర్ ఫండ్స్ తోనూ..

పాఠశాల్లో వసతులు, సౌకర్యాల పెంపు కోసం ప్రభుత్వ నిధులతోపాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ( సీఎస్ఆర్) ఫండ్స్ పైనా దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. వీటితోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే

## ఆంధ్రప్రదేశ్ లో రుణమాఫీ చేసేది

### ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

తెలంగాణలో మాదిరిగా ఆంధ్రప్రదేశ్ లోనూ రైతుల రుణమాఫీ చేయాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలశుక్రవారం ఎక్స్ ద్వారా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల తలసరి అప్పులో, దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో రైతు రుణమాఫీ ఎందుకు చేయరని ఆమె ప్రశ్నించారు.సుమారు రూ. 2,45,554 రుణం ప్రతి రాష్ట్ర రైతు నెత్తి మీద కత్తిలా వేలాడుతోందని పేర్కొన్నారు. గడచినా దశాబ్దంలో అటు కరువు, తుఫానులు, ఇటు పూర్తికాని ప్రాజెక్టులు, సర్కారుల నిర్లక్ష్యం, వెరసి రాష్ట్ర వ్యవసాయం సర్వనాశనం అయిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మరి డబుల్ ఇంజిన్ సర్కారు నడుపుతున్న కూటమి సర్కార్, కేంద్ర సాయంతో ఎందుకు రుణమాఫీ చేయరని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా చేసి ఉండేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా రైతు రుణమాఫీ చేసి, చితికిపోయిన ఏపీ రైతులకు చేయూతనివ్వాలని ఆమె కోరారు. ఇది ఛాయిస్ కాకూడదు, బాధ్యత అనుకోవాలని సూచించారు.



## 3న సీఎం రేవంత్

## అమెరికా పర్యటన

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

సీఎం రేవంత్రెడ్డి అమెరికా పర్యటన ఖరారైంది. ఆగస్టు 3న రాత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా బయల్దేరనుంది. ఈ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలు, పారిశ్రామికవేత్తలను సీఎం కలవనున్నారు. వారితో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురానున్నారు. డల్లాస్ తదితర రాష్ట్రాల్లో ఈ పర్యటన సాగనుంది. ఆగస్టు 11న రేవంత్రెడ్డి అమెరికా నుంచి తిరిగి రానున్నారు



# అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి సహస్రకు కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ చేయూత

సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు
చిన్నారికి నిమ్స్ లో సహస్రకు పూర్తయిన చికిత్స
ప్రస్తుతం ఆరోగ్యంగా సహస్ర
ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు
మా పాప మరో పునర్జన్మ ఇచ్చిన వొడితల ప్రణవ్ రుణపడి ఉంటాం అంటున కుటుంబం.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



నిరుపేద, రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబానికి చెందిన చిన్నారికి అనారోగ్యం సమస్య రాగా.. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ మానవతా హృదయంతో చిన్నారి చికిత్సకు సహకరించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కలిసిన ఆ కుటుంబం వోడితల ప్రణవ్ కు కాంగ్రెస్ పార్టీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల గ్రామానికి చెందిన మేడిపల్లి శ్రీనివాస్ స్వప్నలకు నాలుగేళ్ల కుమార్తె సహస్ర ఉంది. సహస్ర కు మెదడుకు సంబంధించి "థర్డ్ వెంట్రుకల్ సిస్టమ్" అనే వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తల్లిదండ్రులు తిరిగారు. చికిత్స కోసం రూ.2.50 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. కానీ అన్ని డబ్బులు చెల్లించలేని పరిస్థితిలో.. ఈ విషయాన్ని పలువురు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా.. వెంటనే స్పందించిన ఆయన ప్రభుత్వంతో చర్చించి రూ. 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయలను సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ ఓ సి మంజూరు చేయించారు. నెల రోజుల క్రితం హైదరాబాద్ లోని నిమ్స్ లో సహస్రకు చికిత్స నిర్వహించగా ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు. పేదరికంలో ఉన్న తన చిన్నారి చికిత్సకు అండగా నిలిచి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్ వో సి ఇప్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబుకు చిన్నారి సహస్ర తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

# మధిర సీఐ మధు.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర పోలీస్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ మధు కోరారు. శుక్రవారం మధిర శివాలయం వద్ద పొంగి ప్రవహిస్తున్న వైరానాద్రి మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్ల తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు చేపల వేటకు నదులు వద్దకు వెళ్ళవద్దన్నారు. యువత రీల్స్ చేసేందుకు నదులు వద్దకు, వాగులు వద్దకు వెళ్లటాన్ని నిషేధించినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా వాగులు నదులు పొంగితే వెంటనే స్థానిక పోలీసులు గాని 100 గాని సమాచారం అందిస్తే తక్షణమే పోలీసు సిబ్బంది వస్తారని ఆయన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా మాట్లాడుతూ శిధిలావస్థకు చేరిన గృహాల్లో ప్రజలు ఎవరు ఉండొద్దన్నారు. వర్షాలకు గోడలు నాని కూలే ప్రమాదం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పట్టణంలో 21 గృహాలను కోల్చాలని నోటీసులు అందించడం జరిగిందన్నారు. పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోన ధని కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్, ఎర్రగుంట రమేష్ సిద్ధంశెట్టి సందీప్ పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆర్డీవో వినత పత్రం



ప్రజా గొంతుక జూలై 19 డివిజన్ ప్రతినిధి
సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ వినతి 2023 జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టో అభయాసంలో మీరు ఇచ్చిన హామీలు మా మార్గంలో కొంత విశ్వాసాన్ని కలుగజేసినయని మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలలు పూర్తయిన సందర్భంగా మా సమస్యల పరిష్కారం కొరకై దృష్టి సాధించవలసిందిగా కోరుతున్నాము, అభయాసంలో పేర్కొన్న హామీ ప్రకారం జీవో 15 తేదీ 19-2-2009 ముదిరాజ్/ముత్త రాసి/తెలుగోలు బి సి డి నుండి బీసీఏలోకి మార్చాలని చేసి తక్షణమే దాని బీసీఏలో మార్చడం జరగాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎస్ ఎల్ సి 11-10-2022 ఈ సమస్యను రాష్ట్ర బీసీ కమిషనర్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందుకు తెలంగాణ బీసీ కమిషనర్ తగిన ఆదేశాల జారీ చేసి పై హామీని అమలు చేయగలరు ఈరోజు దేవరకొండ ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాస మల్ల నాగయ్య ఆధ్వర్యంలో ఆర్డిఓ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ జింకల లింగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్, రూరల్ మండల అధ్యక్షులు తూటుపల్లి శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు జింకల రవి, కోశాధికారి కొప్పెర శ్రీను, సహాయ కార్యదర్శి జింకల మధు, తూట్పల్లి శంకర్, బద్దిక శ్రీను, నీలం వెంకటయ్య, ఫంగ శ్రీను, రెడ్డి శ్రీను, నీలం అంజయ్య, నీలం నవీన్, జింకల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వైరా ఏసీపీ రెహమాన్
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో కురుస్తున్న వర్గాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు అప్రమత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా డివిజన్ పరిధిలోని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,అలాగే లోలెవల్ క్యాజువేల వద్ద ప్రవాహం ఎక్కువగా ఉంటే ప్రజలు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి సిద్దంగా ఉండాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించినట్లు తెలిపారు. అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని.. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షాల వల్ల ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని ప్రయాణికులకు సూచించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలమయమయ్యే ప్రాంతాలలో రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా శిథిలమైన ఇళ్లు, బావుల వద్దకు వెళ్లరాదన్నారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద, కరెంటు ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. అత్యవసర సమయాల్లో స్థానిక పోలీస్ అధికారులకు కాని డయల్ 100కు ఫోన్‌చేయాలన్నారు.

## బారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి




మధిర రూరల్ ఎస్సై లక్ష్మీభార్గవి.
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ప్రస్తుతం కొనసాగుతున్న తుఫాను కారణంగా వరద ముంపుకు గురైయ్యే ప్రాంతాలను గుర్తించే పనిలో మండల అధికారులు నిమగ్నమై ఉన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా మండల పరిధిలోని చిలుకూరు గ్రామం వద్ద కట్టలేరు నది ప్రవాహ పరిస్థితిని మధిర రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ భార్గవి ఈరోజు ఉదయం పరిశీలించారు. సందర్భంగా గ్రామంలోని రైతులు, పశువుల కాపరులతో సమావేశమై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, రావిరాల సత్యనారాయణ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయం వల్ల అర్హులైన పేద రైతులకు తీవ్రంగా నష్టం... మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//




రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల అర్హులైన పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ వర్తింపజేయాలని మాజీ శాసనసభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నిడమనూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధరణిలో లోపాల వల్ల రైతులకు పాసు పుస్తకాలు అందలేదని,ఇది ప్రభుత్వ లోపం అని దీని కారణంగా రుణమాఫీ వర్తింప చేయకపోవడం రైతుకు నష్టమేనని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గా వ్యవసాయం కోసం రైతులు తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన అన్నారు. అనేకమంది సన్నా చిన్నకారు రైతులు, కౌలు రైతులు వ్యవసాయం కోసం వ్యవసాయ పెట్టుబడుల కోసం బ్యాంకుల వద్ద అప్పులు తెచ్చారని, పేద రైతులు, కౌలు రైతులు బంగారం తాకట్టుపెట్టి బ్యాంకుల వద్ద పంట రుణాలు తెచ్చారని వారిని ప్రభుత్వం రైతులుగా గుర్తించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. బ్యాంకు రుణాలు రీ షెడ్యూల్ చేసిన వారికి, జే ఎల్. జి.కౌలు, రైతు మిత్ర గ్రూపుల ద్వారా ఇతర అవకాశాలను బట్టి రైతులు వ్యవసాయం కోసం అప్పులు తెచ్చారని అన్నారు. ప్రభుత్వం చేస్తానన్న రెండు లక్షల రుణమాఫీ చేయాలి కానీ దీనికి రెండు లక్షల పైన ఉన్న బాకీలు ముందుగా చెల్లిస్తేనే రుణమాఫీ వర్తిస్తుంది అనడం సరైంది కాదని, ప్రభుత్వం చేయాల్సింది చేయాలని, మిగతాది బ్యాంకులు రైతులు మధ్య అవగాహనతో వెసులుబాటును కల్పించుకొని తీర్చే ప్రయత్నం చేస్తారు తప్ప ఇలాంటి షరతులు సరైన నిర్ణయం కాదని ఆయన అన్నారు. కుటుంబంలో ఒకరికి రుణమాఫీ వర్తిస్తుంది అంటే మిగతావారు రైతులు కాకుండా పోతారా... పట్టాదారు పాస్బుక్ ఉన్న ప్రతి ఒక్కరు రైతులేనని అందరికీ వర్తింపజేయాలని,కుటుంబ ప్రాతిపదిక సరైన నిర్ణయం కాదని అన్నారు. వ్యవసాయం కోసం తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో రుణమాఫీ చేస్తేనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది కాబట్టి రైతు భరోసా డబ్బులు కూడా ప్రజల అకౌంట్లో వేసి పెట్టుబడులకు సాయపడాలని, రైతులు మరల దళారుల వద్దకు ప్రైవేటు వడ్డీ వ్యాపారు దగ్గర వెళ్లి దగాకు గురి కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యవసాయ రంగం అభివృద్ధికి నిపుణులతో సంప్రదించి సరైన వ్యవసాయ ప్రణాళికను రూపొందించి సమగ్రంగా పకడ్బందీగా అమలు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్లి తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఏపీపీ జి నాగలక్ష్మి కి ఉద్విగ్న భరిత వీడ్కోలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర కోర్టులో గత తొమ్మిది సంవత్సరాలుగా ఏపీపీగా పని చేస్తు ఈరోజు కొత్తగూడెం కోర్టుకు బదిలీపై వెళుతున్న ఏపీపీ జి నాగలక్ష్మి కి బార్ అసోసియేషన్ ఘనంగా వీడ్కోలు పలికింది .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధిరకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇంతమంది న్యాయవాదుల మనసులను చురగొనడం చాలా అదృష్టంగా వ్యాఖ్యానించారు కొత్తగా వచ్చే ఉద్యోగస్తులు ఇలాంటి ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని న్యాయమూర్తి ఉద్బోదించారు. ఈ కార్యక్రమ%శీ%లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు ఏపీపీ జున్ను భద్రయ్య సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు వాసంశెట్టి కోటేశ్వరరావు సుంకు కోట జ్ఞానేశ్ మోహన్దాస్ నంబూరు జనార్దన్ రావు చింతల గోపాల్ దేవరపల్లి సుబ్రహ్మణ్యం కట్టా పూర్ణచంద్రరావు కావూరి రమేష్ చావలి రామరాజు,పల్లపోతుల కృష్ణారావు, భైరవ భట్ల శ్రీనివాసరావు, మరియు బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొనగా సన్మాన గ్రహీత ఏపీపీ నాగలక్ష్మి మాట్లాడుతూ న్యాయవాదులు న్యాయమూర్తులు సహకరించటం వల్లనే తను ఈ బాధ్యతల్ని దిగ్విజయంగా పూర్తి చేయగలిగానని అందుకు గాను బార్ అసోసియేషన్కు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మరో ఏపీపీ జున్ను భద్రయ్య మాట్లాడుతూ నాగలక్ష్మి ని ఆదర్శంగా తీసుకొని బార్ మరియు బెంచ్ సహకారంతో పేద ప్రజలందరికీ న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవికి శాకంబరి దేవిగా అలంకరణ...





రావూరి సురేష్ బాబు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా వడ్డేపల్లిమండలకేంద్రమైనశాంతినగర్,లోనిశ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవిఆలయంలోశక్రవారంఅమ్మవారిని,ఆర్యవైశ్యమహిళలఆధ్వర్యంలోశాకంబరిదేవి గాఅలంకరించడం జరిగింది.ఆర్యవైశ్యమహిళలుప్రాతకాలంనుంచిఅమ్మవారికి అభిషేక కార్యక్రమంనిర్వహించారు.తదనంతరంఅమ్మవారినివివిధరకాలకూరగాయలుమరియుపండ్లత ోఅలంకరించడంజరిగినది.ఈఅలంకారంయొక్కముఖ్యఉద్దేశముప్రజలందరూకూడాసుఖసంత ోషాలతో,ఆయురారోగ్యాలతోఉండాలనిరైతులకుసకాలంలోవర్షాలుకురిసిపంటలుబాగాపండా లనిఅమ్మవారినిశాకంబరీదేవిగాఅలంకరించడంజరిగింది.ఉదయంమరియుసాయంకాలముమ హిళలుపెద్దసంఖ్యలోఈకార్యక్రమంలోపాల్గొనడం,మహిళలందరూకలిసిసామూహికకుంకుమ ార్చన మరియు లలితా సహస్రనామ,పారాయణం చేయడం జరిగినది మహా మంగళహారతి తదనంతరం ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులందరికీ కూడా తీర్థ ప్రసాదవితరణలుఏర్పాటు చేశారు.పై కార్యక్రమాలు అన్నీ కూడా ఆర్యవైశ్యసంఘం ప్రెసిడెంట్రావూరి.సురేష్ కుమార్ చేతులమీదుగా జరిగాయి.

# రైతు ఋణమాఫీ పట్ల యువజన కాంగ్రెస్ సంబరాలు

హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సికి పాలభిషేకం
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు బ్యాండు భాజాలతో, టపాసులు కాల్చి మిఠాయిలు పంచినృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారుఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా రైతుల పక్షాన మరియు యువజన కాంగ్రెస్ పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు,రైతు రుణ మాఫీకి కృషిచేసిన జిల్లాకు సంబంధించిన రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్,మానకొండూర్ శాసనసభ్యులు డిసిసి అధ్యక్షుడు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో ఒకే విడుతలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే లక్షలోపు రైతు రుణమాఫీ ద్వారా కరీంనగర్ జిల్లాలో 37, 745 రైతులు మంది రైతులు రుణమాఫీ లబ్ది పొందారు పదేళ్ల అధికారంలో ఉండి కేసీఆర్ 28 వేల కొట్లు రైతు రుణమాఫీ చేయలేకపోయారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒకే విడతలో 31 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేస్తుంది .ఏకకాలంలో రైతు రుణ మాఫీ చేయడం పట్ల ప్రతిపక్షాల గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పని మడమ తిప్పని విధంగా ఆగస్టు లోపే రుణ మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఏకకాలంలో మాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న మాట ప్రకారం దమ్ముంటే హరీష్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రైతు రుణమాఫీ ద్వారా లబ్ధి పొందిన ప్రతి రైతుకు చేరే విధంగా కాంగ్రెస్ నాయకులు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, పంజాల సతీష్, బండ నవీన్ , లంకదాసరి గంగరాజు, జంగ అనిల్, గద్దం రాఘవేంద్ర,ఇప్పలపల్లి చంద్రశేఖర్ ,ముక్క మహేందర్, చల్లూరి విష్ణువర్ధన్, ముక్క రమేష్ జన్ను ప్రసాద్,బిట్ల సాయి తేజ, కొండ్ర నాగరాజు, కొండ్ర బాలు,రాజేష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన దరఖాస్తులలో పొరపాట్లను సవరించేందుకు హెల్ప్ డెస్క్ కౌంటర్ ఏర్పాటు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పురపాలక సంఘం కార్యాలయం హాలియా నందు ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తులలో పొరపాట్లు ఏమైనా ఉన్న యెడల సవరించు కొనుటకు గాను హెల్ప్ డెస్క్ కౌంటర్ ఏర్పాటు చేయనైనది ,కావున పట్టణ ప్రజలు ప్రజాపాలన దరఖాస్తుల్లో పొరపాట్లు ఉన్న ఎడల హాలియా పురపాలక సంఘం కార్యాలయమునకు వచ్చి హెల్ప్ డెస్క్ కౌంటర్ నందు సంప్రదించి మీయొక్క పొరపాట్లను సవరించుకోగలరని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము.

## బండారు మాలప్ప మనలో ఎప్పుడూ ఉంటాడు చల్లా నరసింహారెడ్డి



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై19 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ విలేజ్ లో కార్పొరేటర్ బండారు మనోహర్ తండ్రి బండారు మాలప స్వర్గీయులైనారు,విషయం తెలియగానే రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు %ద% తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి విచ్చేసి శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించి వారి ఆత్మ శాంతి కలగాలని భగవంతుని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సిద్ధల దశరథ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి,కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్టగల జగన్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే ను కలిసిన ప్రజలు నాయకులు..



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా తాను పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను వివిధ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు, పలువురు కార్యకర్తలు తన నివాసం వద్ద కలిశారు. పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పలువురు మాజీ ఎమ్మెల్యే కు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కార్తీక్ రెడ్డి ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



మాజీ మంత్రి,మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని కలిసిన రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు.
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 19 (చిక్కిరి శ్రీకాంత్)

రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గంలో శాసనసభ్యురాలు. సబితా ఇంద్రారెడ్డి గారిని మరియు యువ నాయకులు శ్రీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ సీనియర్ నాయకులు శ్రీ. కొలన్ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మారిన రాజకీయ సమీకరణాల దృష్ట్యా పార్టీ బలోపేతానికి, పార్టీలో ఉన్న క్యాడర్ మనోధైర్యాన్ని నింపుటకు సంబంధించిన విషయాలపై చర్చించుట కొరకు,..మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు . సబితా ఇంద్రారెడ్డి , మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం భవిష్యత్తు ఆశా కిరణం యువ నాయకులు. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకముగా కలిసి మీ నాయకత్వమే మాకు శ్రీరామరక్ష అని వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు శ్రీ. డి. రమేష్ ముదిరాజ్ , పచ్చ శ్రీనివాసులు , ఎక్స్ కార్పొరేటర్ జంగన్న,వీర్లపల్లి నవీన్, ఉమారెడ్డి డి.వినాయక ప్రితం, అక్కిరాజు,సుబ్బారావు, బి. భాను ప్రకాష్, కే.రవీందర్, కే. శ్రవణ్, ఎం.నరేష్ యాదవ్, బిటీ.శ్రీనివాస్, పి. కృష్ణ, గౌతమ్, డి.రాజేష్ కుమార్,దేవదాస్,శ్రీ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడి బాట



అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన పారిజాత నరసింహారెడ్డి
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై19 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ లోని అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి తదితరులు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబితాఇంద్రారెడ్డి




ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై19 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,.. ధాతు నగర్ లో ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి విద్యార్థులతో మాట మంతి నిర్వహించి వారి యొక్క విద్యా ప్రమాణాలు తెలుసుకొని విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేయటం జరిగినది.

## ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో తెలంగాణ సంస్కృతికి బోనాల ఉత్సవలు



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బోనాల ఉత్సవాలను ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ హుజూరాబాద్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆల్ఫోర్స్ స్కూల్స్ చైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి పాల్గొని బోనాల ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేసారు.ఆషాడమాసంలో బోనాల ఉత్సవాల నూ జరుపుకుంటారు. భోనం అనగా భోజనం అని అర్థం . ఆషాడ మాసంలో అమ్మవారు తమ పుట్టింటికి వెళతారు . అమ్మవారిని భోనంతో ఎదుర్కొని ఓడి బియ్యం, చీరే,సారెలను అమ్మ వారికి అందించి పూజిస్తారు. విద్యార్థులు చదువుతో పటుగా తమ సంస్కృతి ఆచార సంప్రదాయాలను గురించి తెలుసుకోవాలని చైర్మన్ విద్యార్థులకు సందేశం అందించడం జరిగింది. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రెడ్ డే వేడుకల్లో పాల్గొని చిన్నారులు అద్భుత ప్రసంగం చేశారు. నిన్న జరిగిన హౌజు ఎలక్షన్స్ విజేతలకు బహుమానాలు అందివడం జరిగింది.ఈ కార్యక్రమ్ లో చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### కొలనూరులోని పి.హెచ్.సీ, పెద్దరాతుపల్లి లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేసిన...

# రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :







శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పెద్దపల్లి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఓదెల మండలం కొలనూరు గ్రామం చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 13 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పెద్దపల్లి నుంచి ఓదెల వయా కొత్తపల్లి, కొలనూరు వరకు వెళ్ళే రోడ్డును, కోటి 56 లక్షల వ్యయంతో నిర్మించిన కొలనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రులు ప్రారంభించారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రులు, అక్కడ తిరుమల ఆయిల్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారిచే 170 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయబోతున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి మంత్రుల బృందం శంకుస్థాపన చేసి అనంతరం కాల్వ శ్రీరాంపూర్ రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు తమ అనుభవాలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఆయిల్ పామ్ సాగు అంతర్ పంటల సాగు, వాటితో వచ్చే ఆదాయం వంటి పలు అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన రైతు గత సంవత్సరం నుంచి 8 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నామని, సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర రైతాంగం తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. నీటి పారుదల, విద్యుత్ రంగం, ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. రైతులకు రుణ మాఫీ చేయాలనే సంకల్పంతో రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించి లక్ష రూపాయల వరకు రుణం ఉన్న రైతుల ఖాతాలలో మాఫీ సొమ్ము జమ చేశామని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు ఇప్పటి వరకు 2500 ఎకరాల వరకు మాత్రమే జరిగిందని , ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ విస్తీర్ణం 10 వేల ఎకరాలకు పెరగాలని, ఆసక్తి గల రైతులందరిని ఆయిల్ పామ్ దిశగా మళ్ళీంచాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, రైతులు పొద్దు తిరుగుడు అంతర్ పంట క్రింద వేస్తే ఇదే కంపెనీ మద్దతు ధరపై కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ అధికారుల సూచనలు రైతులు పాటించాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న భూమి లోనే ఎక్కువ పంటలు పండించాలని, రైతులు పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలని ఆయన సూచించారు. మనకు అవసరమైన అన్ని రకాల నేలలు వాతావరణం, వనరులు అందుబాటులో ఉన్నాయని వీటిని వినియోగించుకొవాలని అన్నారు. మన దేశానికి ఆయిల్ పామ్ 100 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉందని, కానీ మన దగ్గర ప్రస్తుతం కేవలం 3 లక్షల 96 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే పండుతుందని, మిగిలినవి ఇండోనేషియా, మలేషియా వంటి విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా పామ్ ఆయిల్ పండిస్తున్నది తెలుగు రాష్ట్రాలు మాత్రమేనని, ప్రతి ఎకరానికి మూడు , నాలుగు సంవత్సరాల సమయానికి పామ్ ఆయిల్ రైతుకు 51 వేల వరకు సబ్సిడీ సొమ్ము ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలకు, మందులకు, డ్రిప్ ఏర్పాటుకు సైతం సబ్సిడీ అందజేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారాలు వినియోగించుకుని ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని మంత్రి సూచించారు. తుఫాన్, కరువు వల్ల పామ్ ఆయిల్ పంటకు ఇబ్బంది లేదని, ఈ పంటకు కోతుల బెడద ఉండదని, అధికంగా కూలీలు అవసరం లేదని అన్నారు. ప్రజా ప్రతినిధులు విస్తృతంగా పర్యటిస్తూ పామ్ ఆయిల్ పంట సాగు అధికంగా జరిగేలా చూడాలని మంత్రి కోరారు. భూమి ఉన్న ప్రజా ప్రతినిధులు అంతా తప్పనిసరిగా పామాయిల్ పంట సాగు చేయాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్క రైతు అవకాశం ఉన్న మేర ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు ఎకరానికి ఖర్చులు పోగా లక్ష వరకు ఆదాయం వస్తుందని, దీనికి కోతుల బెడద ఉండదని, రైతుల వద్ద నుంచి ఆయిల్ పామ్ కొనుగోలు చేసేందుకు తిరుమల ఆయిల్ కెమికల్స్ కంపెనీ ద్వారా ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం మనకు అవసరం ఉన్న తినే ఆయిల్ ను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, దీనిని తగ్గించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తరించాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ పనిచేస్తుందని , మన పెద్దపల్లి జిల్లాలో సైతం 45 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంటల సాగు జరగాలని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా ఆర్టీసీ సంస్థ బలోపేతం అవుతుందని, స్థానిక శాసన సభ్యుల డిమాండ్ మేరకు పెద్దపల్లిలో నూతన బస్సు డిపో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, క్రమ శిక్షణతో ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తీసుకుని వస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు విస్తరణ వంటి కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నిన్న లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో లక్ష రూపాయల వరకు రుణం ఉన్న దాదాపు 30 వేల మంది రైతులకు 150 కోట్లు మాఫీ చేశామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు వల్ల రైతు ఆదాయ వనరులు పెరుగుతాయని అన్నారు. రైతులు పండించిన పామ్ ఆయిల్ కొనుగోలు చేసి ఆయిల్ తయారు చేసేందుకు వీలుగా 24 ఎకరాల స్థలంలో 170 కోట్ల పెట్టుబడితో పా ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, దీని ద్వారా నేరుగా 200 మంది స్థానిక యువతకు ప్రత్యక్షంగా, 500 మంది యువతకు పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు.వరి పంటకు సంబంధించి కూడా విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రైస్ బ్రాన్ ఆయిల్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, 100 కోట్ల పెట్టుబడితో ప్రతి రోజు 300 టన్నుల ఆయిల్ తయారీ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు శాశ్వతంగా సాగునీటి కష్టాలు తీర్చేందుకు పత్తి పాక రిజర్వాయర్ ఏర్పాటుకు సర్వే పనులు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, రైతు రుణమాఫీ జరిగిన శుభ సందర్భంగా ఈ కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, రైతులను రుణ విముక్తులు చేయడానికి దృఢ నిశ్చయంతో పని చేసిన ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 170 కోట్లతో నిర్మిస్తున్న పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభమవుతున్న నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చని అన్నారు. రైతు ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం ఆర్జించవచ్చని, తాను కూడా పామ్ ఆయిల్ పంట సాగు చేయడం జరుగుతుందని, రైతులంతా ముందుకు వచ్చి పామ్ ఆయిల్ సాగు చేయాలని అన్నారు. ఎస్సారెస్పీ డి83, డీ86 చివరి ఆయకట్టు సాగు నీరు సమస్య పరిష్కారం కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు టి.భాను ప్రసాద్ రావు, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, అదనపు కలెక్టర్ లు జే .అరుణ శ్రీ , జీ.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, డిసిపి ఎం.చేతన , రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ సీఈఓ కేశవ్ కళ్యాణ్ కర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జి పై నూతన బ్రిడ్జి నిర్మించాలి.

సిపిఎం పోరుబాటలో డిమాండ్

వలిగొండ జులై 19 ప్రజా గొంతుక ప్రతినిధి




వలిగొండ మండలంలోని.వర్కట్ పల్లి గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వకు అనుసంధానంగా ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై వెంటనే నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయాలని, గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్కకాటుకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారుశుక్రవారం రోజున వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించగా వర్కట్ పల్లి నుండి పొద్దుటూరు కు వెళ్లే లింకు రోడ్డులో ప్రమాదకరంగా మారిన బ్రిడ్జిపై నూతన బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ రోడ్డు మార్గం ద్వారా నిత్యం పొద్దుటూరు,వర్కట్ పల్లి గ్రామాల ప్రజలతోపాటు వందలాది మంది రైతాంగం తమ పంట పొలాలకు వెళుతుంటారని ధర్మారెడ్డి పల్లి కాలువ కు చెందిన బ్రిడ్జి ప్రమాదకరంగా మారిందని ఒకవైపు గోడ మొత్తం కూలిపోయి దీని మీదుగా ప్రయాణం చేసేవారు ఎప్పుడు కాలువలో పడిపోతారో తెలియని పరిస్థితి వస్తుందని అనేకమంది రైతులు తమ ధాన్యాన్ని ఈ బ్రిడ్జి ద్వారా తీసుకుపోవడానికి రాకపోకలు సాగిస్తారని అన్నారు. అదేవిధంగా గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాము కాటుకు కుక్క కాటుకు వైద్యం అందక చౌటుప్పల్ భువనగిరి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని అనేకమంది రైతులు పంట పొలాల్లో పాముకాటుకు ఈ మధ్యన గురై తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని వెంటనే వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని అదే విధంగా హాస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి,సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి,చేగురి నరసింహ,రొండి మల్లేశం,గోగు కిష్టయ్య,చేగురి రాములు,రైతులు మీసాల మల్లయ్య,ఏర్పుల అశోక్,మీసాల రవీందర్,రొండి ఐలయ్య,బంగారు నర్సింహ,పల్లెర్ల శ్రీకాంత్, మీసాల శివాజీ తదితరులు పాల్గొన్నారు

## సనేల హెల్త్ ,శంకర కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సనెల హెల్త్ నిర్వాహకులు,శంకర కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని సనేలా హెల్త్ నిర్వాహకులు వెలిగేటి కరుణాకర్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వివేకానంద వృద్ధాశ్రమములో హైదరాబాద్ కు చెందిన సనేలా హెల్త్ టెక్నాలజీస్, కంచి కామకోటి వారి శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మనిషి అవయవాలో ముఖ్యమైన కంటి సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు, మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి ఆర్గనైజర్ బాలరాజు మాట్లాడుతూ ఇప్పటివరకు 30 లక్షలు కంటి ఆపరేషన్లు, ఐదు కోట్ల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారికి హైదరాబాద్ తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి, ఒక నెల రోజుల తరువాత మళ్లీ వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దూరప్రాంతాలకు వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి నాగేశ్వరరావు, సనెల హెల్త్ టెక్నాలజీస్ నిర్వాహకులు బూర వెంకటేశ్వర్లు,డాక్టర్లు రిషాయ్, వేదిక, పార్వతి, గోల్డెన్, సందీప్, వృద్ధాశ్రమ ట్రస్ట్ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, కార్యదర్శి తల్లాడ కృష్ణమూర్తి, కోశాధికారి బండి శ్రీనివాస్ సభ్యులు కొత్త మల్లికార్జున్, కోటగిరి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గోపాల్ పేట: గత రాత్రి నుండి ఎడతేరని వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉందని యువజన కాంగ్రెస్ ఆర్టీఐ జిల్లా ఛైర్మెన్ కొంకి రమేష్ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లోనే ఇళ్ల నుంచి బయటికి రావాలని గ్రామాల్లో దిగువన ఉన్న ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. బడికి వెళ్ళే విద్యార్థులు, పొలాలకు వెళ్ళే రైతులు, కూలీ పనులకు వెళ్ళేవారు అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని బయటికి వెళ్లాలన్నారు. మట్టి మిద్దెలు, పూరి గుడిసెలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.



# తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజు చల్లా నరసింహారెడ్డి



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 19 (చిక్కిరి శ్రీకాంత్)

వ్యవసాయాన్ని పండుగలా మార్చి, రైతులను రారాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆ క్రమంలో రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయడం ఓ చరిత్రాత్మక విజయమని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్న గారికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్న శ్రీధర్ బాబు అన్నకి పాలాభిషేకం కార్యక్రమం శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అధితులుగా రాష్ట్ర అర్బన్ డౌలప్మెంట్ కార్పొరేషన్ చెర్మన్ డీసీసీ అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి అన్న రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చెర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్న ఇద్దరు అధితులు పాల్గొని పాలాభిషేకం చేయడం జరిగింది డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన రైతు రుణమాఫీ, తర్వాత మళ్లీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ పథకం.. రైతు సంక్షేమ విధానాల్లో ఓ గొప్ప కార్యక్రమంగా, యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని సీఎం ఉద్ఘాటించారు.రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డగోలు మాటలు చెప్పే అలవాటు గాంధీ కుటుంబానికి లేదని, కాంగ్రెస్ పార్టీ మాటిస్తే అది శిలాశాసనం లాంటిందని తెలంగాణ ఏర్పాటు విషయంలోనైనా, ఆరు గ్యారంటీల అమలు విషయంలోనైనా, నేటి రైతు రుణమాఫీ విషయంలోనైనా ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందని ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు నరేందర్ అన్న గారు డీసీసీ అధికార ప్రతినిధి సులోచనమ్మ శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజయ్ యాదవ్ కౌన్సిలర్లు బండి శ్రీకాంత్ యాదవ్ అమృత రెడ్డి మాక్మూర్ శ్రీకాంత్ యాదవ్ శ్రీకాంత్ రెడ్డి తాజ్ బాబా షాంశుద్దీన్ ఎంపీటీసీ తొంట అశోక్ మండల్ సర్పంచులు రమేష్ యాదవ్ లక్ష్మయ్య రాములు నాయక్ మండల్ ఉపాధ్యక్షులు బంగారం కుమార్ బొబ్బిలి శేఖర్ ముదిరాజ్ నాజిర్ భాయ్ ప్రవీణ్ లింగం యాదవ్ యాదవ్ శివ ముదిరాజ్ శ్రీధర్ యాదవ్ మీట్టు అంజయ్య యాదవ్ గణేష్ నాయక్ రవి నాయక్ రఘు మల్లేష్ యాదవ్ భాస్కర్ రెడ్డి లుంగీ నాజిర్ భాయ్ ఆర్ఎస్ యాదగిరి జగన్ నర్సింగ్ రావు శేఖర్ గుప్తా సంజు రాకేష్ శ్రీరాములు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు

## భూకబ్జాదారుల ఆగడాలకు హద్దే లేదా?? పేదల భూములు గుంజుకుంటే ఊరుకునేది లేదు.




సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం లాలసాహెబ్ గూడకు చెందిన దారా పద్మావతి తో కలిసి నేడు షాపూర్ నగర్ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా దారం పద్మావతీ మాట్లాడుతూ సర్వే నెంబర్ 344/1,345/1 లో మా సొంత భూమి లోకి వెళుతుంటే కెఎల్ యూనివర్సిటీ సెక్యూరిటి సూపర్వైజర్ సిబ్బంది రానివ్వలేదని ఈ విషయమై పోలీస్ స్టేషన్ లో చెప్పగ ఎందుకు చెప్పారని వాళ్ళ సిబ్బంది, కుమారుడు దారం నర్సింగ్ రావు పై భౌతిక దాడి చేస్తూ మా యాజమాన్యం మిమ్మల్ని చంపి పేగులు వేసుకోమన్నారని మళ్ళీ ఒకసారి వస్తే చంపేస్తామని అన్నారని అన్నారు. ఈ విషయం కేస్ లో యాజమాన్యం పై కాకుండా సిబ్బంది పై వేశారని ఇప్పటికైనా న్యాయం చెయ్యాలని అన్నారు.ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ గతంలో కూడా గాజులరామారం లో విలేకరులపై,రెవెన్యూ అధికారులపై దాడులు జరిగినా కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల నేటికి ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని కావున కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని లేకపోతే బాధితులతో కలిసి కమిషనర్ దగ్గరికి వెళతామని అన్నారు.అదే విదంగా దాడులు చేసిన సిబ్బంది పై,చేయించిన యాజమాన్యం పై హత్యాయత్నం కేసు వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాధితులు దారం పద్మావతి, దారం నర్సింగరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్, కోశాధికారి సదానంద,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాజు మన తెలంగాణ ముఖ్యమంత్రికీ పాలాభిషేకం చేసిన నాయకులు



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 19 (చిక్కిరి.శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ఎక్స్ రోడ్ నందు సరూర్నగర్ డివిజన్ మరియు రామకృష్ణ పురం డివిజన్ లోని రైతు రుణ మాఫీ చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి, గౌరవనీయులు శ్రీ ఎనముల రేవంత్ రెడ్డి కి ఫోటోకు పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న కిచన్నగారి లక్ష్మి రెడ్డి మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు%ు%పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు డివిజన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## సీఎం రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేసిన బొంపల్లి గ్రామ రైతులు....



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ: మొదటి విడతలో భాగంగా రుణ మాపి లక్ష లోపు ఉన్న రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి. బొంపల్లి గ్రామ రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ...పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ విదంగా రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే చెప్పిన విదంగా రైతుల పక్షపతిగా రైతు సంతోషాన్ని కోరుకుంటున్నట్లు... ఏ పార్టీ ఇప్పటి వరకు ఏకదాపిగా రుణమాఫీ చేయలేదని...మేము అందరమూ రైతులము కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉంటామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,పెద్దలు మాజీ సర్పంచ్ లు కోళ్ల సురేష్,గాంధే రాములు, అంతిరెడ్డి,నర్సింహారెడ్డి, బాబు,శేఖర్,రాము,బషీర్,ఖలీమ్,ఇంత్యాజ్, భాస్కర్,మల్లారెడ్డి,ప్రభాకర్ రమేష్,మహేష్,ముబేర్,అశోక్,యాదయ్య,నర్సిములు,గ్రామ రైతులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## సౌదీ అరేబియా అరేబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ వాసి శ్రీదేవి సురేష్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్





సౌదీ అరేబియా యూనివర్సిటీ ప్రొపెసర్ హైదరాబాద్ వాసి డా" శ్రీదేవి వారి భర్త సురేష్ గారు ప్రైమర్ స్కూల్ బుద్లాపూర్ ,బ్రహ్మణ్పల్లి పాఠశాలలో విద్యాతులందరికి నోట్ బుక్స్ పెన్ బిస్కెట్ లు డోనేట్ చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో దోమ ఎంఈఓ. హరించంద్ర సార్ గారు పాల్గొని మా మండలం లో ఉన్న చాలా ఊర్ల పాఠశాలలో చాలా పేద విద్యార్థుల ఉంటారు వారికి నోట్ బుక్స్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా చాలా స్కూల్ లో పేద విద్యార్థులు ఉంటారు వారికి కూడా ఇస్తే బాగుంటుందని భవిష్యత్ లో ఇంకా అనేక మంది పేద విద్యార్థులకు మీరు సేవ చెయ్యాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం లాల్య నాయక్ సార్ గారు జిల్లా జేఏసీ. నాయకుడు ముకుంద నాగేశ్వర్, రాములు పాఠశాల హెచ్ఎం. వెంకట్ రెడ్డి , లక్ష్మన్ బుద్లాపూర్ మాజీ సర్పంచ్ మధావులు,పాండు నాయక్, సి ఆర్ పి రెడ్యానాయక్ శ్రీశైలం ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ ఆందోల్ మైసమ్మ బోనాలోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రహదారి పై గల శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లీ దేవాలయం 19వ వార్షికోత్సవ బోనాల మహెూత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అనవాయతీ ప్రకారం మొదటి రోజు శాలివాహనులు పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను, డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం బోనం కుండలో వండిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. శాలివాహనులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ బోనాల వేడుకలు మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు సిలువేరు వెంకటేష్, గౌరవ అధ్యక్షుడు మల్కాజిగిరి బాబు, ఉపాధ్యక్షుడు మల్కాజిగిరి నరసింహ మాజీ ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, సిలువేరు కాశయ్య, మల్కాజిగిరి రమేష్, సిలువేరు అంజయ్య, మల్కాజిగిరి అంజయ్య, సిలువేరు యాదయ్య, మల్కాజిగిరి పాపయ్య, సిలువేరు నరసింహ, మల్కాజిగిరి మల్లేష్, చిలువేరు బుచ్చయ్య, మల్కాజిగిరి శ్రీశైలం, గంగాధరి గణేష్, మల్కాజిగిరి నరసింహ, చిలువేరు బాలయ్య, మల్కాజిగిరి గిరివర్ధన్, సిలివేరు మధు, మల్కాజిగిరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దబ్బటి శేఖర్ కు ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ ఎన్నికైన సందర్భంగా మెడిటేషన్ నిర్వాహకులు స్వర్ణలత దేవుని చిత్రపటం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి వివరించి మీకు ఎటువంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుర్యానారయ. సత్యనారయణ , ముత్యాలు , లక్ష్మి శాంతి , తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మనసున్న మహారాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో మన తెలంగాణ ముఖ్యమంత్రి తిరుమల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క సమక్షంలో రైతుల పక్షాన పోరాడి రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ పై నిర్ణయం తీసుకుని విడతల వారీగా ముందుగా లక్ష రూపాయలు రైతులకు రుణమాఫీ చేయడం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం రైతందానికి ఎంతో మేలు జరిగిందని దిర్సంపల్లి వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో. రాములు గౌడ్. బందయ్య. సత్తయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి విజయవంతం చేయడం జరిగింది.

# హరీశ్‌రావు ఎప్పుడు రాజీనామా చేస్తారో చెప్పాలి





ఎడ్ల బండి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రైతు రుణమాఫీపై బీఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత లేదని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. హరీశ్‌రావు ఎప్పుడు రాజీనామా చేస్తారో ? చెప్పాలన్నారు. రుణమాఫీ చేయడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదని, అందుకే అవాకులు చెవాకులు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రుణమాఫీ సందర్భంగా అచ్చంపేట లో కాంగ్రెస్ రైతులు ఎడ్ల బండి ర్యాలీ నిర్వహించింది. రుణమాఫీ సంబరాల్లో భాగంగా రైతు వేదిక వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరిగాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% 'రైతు రుణమాఫీపై బీఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత లేదు. హరీశ్‌రావు ఎప్పుడు రాజీనామా చేస్తారో చెప్పాలి. రుణమాఫీ చేయడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదు. అందుకే అవాకులు చెవాకులు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలో జిరో కాబోతుంది. బీఆర్ఎస్ నేతలకు రుణమాఫీ గైడ్ లైన్ తెలియకుండానే గతంలో రుణమాఫీ చేశారా?. ఇంటికి ఒక్క రుణమాఫీ అంటూ తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు. బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మవద్దు. పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుంది. కాంగ్రెస్ రుణమాఫీ చేయదని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారం చేశారు. ఏకకాలంల రుణమాఫీ చేయడంతో ప్రతిపక్షాలకు మతి భ్రమించింది. రుణమాఫీకి కృతజ్ఞతగా రైతులతో వరంగల్‌లో రాహుల్ గాంధీతో భారీ సభ ఏర్పాటు చేస్తాం' అని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ పంటరుణాల మాఫీ అసాధ్యమని ప్రతిపక్షాలు మాట్లాడినా.. సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణం చేసి మరీ గడువుకు ముందే మాటనిలబెట్టుకున్నారు. పాలనా పగ్గాలు చేపట్టిన 8 నెలల్లోనే అసాధ్యమన్న దాన్ని సుసాధ్యం చేశారు. నిన్న లక్ష్య వరకు రుణమాఫీ అయింది. దాంతో అధికార కాంగ్రెస్‌లో జోష్ నిండింది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల జనాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఉమామహేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి,సీనియర్ నాయకుడు గంగాపూర్ రాజేందర్,డాక్టర్ మోపతయ్య,కాశన్న యాదవ్,అంతటి మల్లేష్,వివిధ మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్,వెంకట్ రెడ్డి, అనంతరాజు రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుందా మల్లికార్జున్,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు సుశీల భాయ్, గుదట్టి బాలరాజు,కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా,మహబూబ్ అలీ,కుంద ఆంజనేయులు, సుధాకర్, షాబుద్దీన్,స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పుడు కుప్పకూలి పోతుందో తెలియని పరిస్థితుల్లో....



ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్
ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బాలుర ఎస్సీ కళాశాల హాస్టల్ కు నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని అప్పటి వరకు ప్రయివేట్ బిల్డింగ్ లోకి మార్చాలని శుక్రవారం డి ఎస్ సి డి వో పెద్దపల్లి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్సీ ప్రభుత్వ బాలుర కళాశాల వసతిగృహం పూర్తిగా శిథిల వ్యవస్థలో ఉంది వర్షాలు కొడుతున్న సమయంలో వర్షపు నీళ్లన్నీ విద్యార్థుల గదిలోకి ప్రవేశించి నిల్వ ఉంటున్నాయి మరియు గోడలు మొత్తం తడిగా మారి పైకప్పు పెచ్చులు మొత్తం ఊడిపోతున్న పరిస్థితి ఉంది ఏ సమయంలో కుప్పకూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.ఈ యొక్క సమస్యను వెంటనే గుర్తించి వారిని నూతన భవనం కట్టించే వరకు ప్రస్తుతం ప్రైవేటు బిల్డింగ్ అద్దెకు తీసుకుని ప్రైవేట్ బిల్డింగ్ లోనికి హాస్టల్ ను మార్చాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గద్దల సిద్ధార్థ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో యువకులు సత్తా చాటాలి.

ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పుల్లయ్య
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రబారి డిల్లీ లోని తిమార్పూర్ ఎమ్మెల్యే దిలీప్ పాండే ని హైదరబాద్ లిబర్టీ సర్కిల్ లోని రాష్ట్ర కార్యాలయం లో ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా దిలీప్ పాండే మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో యువకులు పోటీ చేయాలని ఈ దేశం బలమైన దేశంగా అవతరించాలంటే యువకులు రాజకీయాలలో రావాలని అన్నారు ఈ సందర్భంగా ఆప్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గంధం పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు రాబోయే రోజుల్లో తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతం పై తెలంగాణ ఆప్ ఇంచార్జీ దీలిప్ పాండే తో చేర్చింటం జరిగింది అని మీడియాకు తెలియచేశారు.

## వర్షాకాలం వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



గోపాల్ పేట:- మండల పరిధిలోని జయన్న తిరుమలాపూర్ గ్రామాన్ని వనపర్తి జిల్లా ఏ.ఎల్.ఓ టీమ్ సందర్శించి బ్రీడింగ్ చక్కర్స్ ద్వారా పైరెత్రిన్ స్ప్రే చేయించడం జరిగింది ఈసందర్భంగా ఏ.ఎల్.ఓ టీం సభ్యులు గంధం రాజు స్థానికులతో మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండీల లోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని కొబ్బరిబొండాలు ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు వర్షా కాలంలో దోమలు వృద్ధి చెంది వాటి వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి డ్రమ్ములో హౌస్లో ప్లాస్టిక్ కంటైనర్ మరియు కుండలో నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా కడుకొనీ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏం ఎల్.హెచ్.పి పుష్పాలత స్థానిక సూపర్వైజర్ సుచిత్ర ఏ.ఎల్.ఓ టీమ్ సభ్యులు రాజశేఖర్ రెడ్డి జ్ఞానేశ్వర్ గోవిందరాజు ఏ.ఎన్.ఎం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా :





మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కాకతీయ కాలనీ సెంటర్ వన్ మరియు సెంటర్ 2 లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని జులై 15 నుండి జూలై 20 తారీకు వరకు నిర్వహించాలని ఐసిడిఎస్ సీడీపీఓ విజయలక్ష్మి మరియు సూపర్వైజర్ సరిత సూచించారు రెండు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల వయసు కలిగిన పిల్లల్ని అంగన్వాడి స్కూల్లో చేర్పించాలని ఇంటింటికి తిరుగుతూ అడగాలని అంగన్వాడి టీచర్లని కోరారు అనంతరం ఆరు నెలలు పడ్డ చిన్నారులకు అంగన్వాడి స్కూల్ లోనే అన్నప్రసన కార్యక్రమం మరియు అక్షరాభ్యాసం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్ కాకతీయ కాలనీ సెంటర్ వన్ మరియు సెంటర్ టు టీచర్లు విక్టోరియా సుజాత ఆయాలు తిరుపతమ్మ మాయమ్మ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు

# ఘన సన్మానం

### ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్

రాయికల్ మండలం లోని రామాజి పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి, పదోన్నతి,బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల కు బుధవారం పాఠశాల పక్షాన ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులు గా గ్రామ మాజీ సర్పంచ్ లు బెజ్జంకి మోహన్,వాసరి రవి యాదవ్, ఎస్.ఎం.సి మాజీ చైర్మన్ కటుకం రమేష్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీ సహజమని బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రామాజి పేట్ పాఠశాలకు ఎనలేని సేవలు చేసారని,మంచి ఫలితాలు తీసుకవచ్చారని అందరు గర్వించే మంచి దేశభక్తి, జాతీయ భావాలు కలిగిన విద్యార్థులను తయారు చేసారని అన్నారు. గ్రామస్తుడిగా పాఠశాల హిందీ పండితుడిగా,సామాజిక కార్యకర్త గా పని చేసిన స్వామి యాదవ్ చేసిన సేవలు మరువలేనివని,ఉత్తేజం నిర్వహణలో సేవాకార్యక్రమాలు నిర్వహించడంలో ప్రత్యేకమైన పాత్ర పోషించారని అన్నారు. అనంతరం పదోన్నతి,బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులైన వేల్పుల స్వామి యాదవ్,వల్వోజు శ్రీనివాస చారీ,తంగళ్ళపెల్లి సతీష్,అంజుంబేగం లను శాలువాలతో సత్కరించి మెమొంటో,పుష్పగుచ్చాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెనుగు రమేష్,లక్ష్మీ కాంతం,ప్రతాప్ రెడ్డి, మైస శేఖర్,బూసి రమ, జ్యోతి,యశోద,పూర్వ విద్యార్థులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 24 గేట్లు ఎత్తి న తాలిపేరు ప్రాజెక్టు.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జలకళతో తాలిపేరు ప్రాజెక్టు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద పోటెత్తుతోంది.ఎగువన ఉన్న చత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు భారీగా వరద చేరుతోంది. దీంతో అధికారులు శుక్రవారం 24 గేట్లు ఎత్తి 59 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువన గోదావరికి విడుదల చేస్తున్నారు.అటు గోదావరికి కూడా వరద ప్రవాహం పెరుగుతోంది. తాలిపేరు ప్రాజెక్టుకు ఎగువ నుంచి 60,297 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్టులో క్రమేపీ వరద ఉధృతి పెరుగుతుందని ప్రాజెక్టు ఏఈ ఉపేందర్ తెలిపారు. చింతవాగు,పగిడి వాగులు ఉరకలేస్తున్నాయి. మరో 24 గంటల్లో తాలిపేరు రిజర్వాయర్‌లో వరద ప్రమాదస్థాయికి చేరుకుంటుందని నీటిపారుదల శాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. ప్రాజెక్ట్ దిగువన ఉన్న గ్రామాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, అలర్ట్‌గా గేట్లను ఎత్తాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ ఇంజినీర్లను ఆదేశించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై మధు బాబు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోనకల్ సబ్ ఇన్స్ పెక్టర్ మధు బాబు కోరారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు చేపల వేటకు వాగులు, చెరువులు వద్దకు వెళ్ళవద్దన్నారు. యువత రీల్స్ చేసేందుకు వాగులు, చెరువులు వద్ధకు వెళ్లటాన్ని నిషేధించినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా వాగులు చెరువులు నదులు పొంగితే వెంటనే స్థానిక పోలీసులు గాని 100 గాని సమాచారం అందిస్తే తక్షణమే పోలీసు సిబ్బంది వస్తారని ఆయన తెలిపారు. అధెవిధం గా శిధిలావస్థకు చేరిన గృహాల్లో ప్రజలు ఎవరు ఉండొద్దన్నారు. వర్షాలకు గోడలు నాని కూలే ప్రమాదం ఉన్నట్లు ఆయన తెలిపారు. పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# ఆన్లైన్ సెంటర్ ని ఓపెన్ చేసిన కార్పొరేటర్ పద్మశ్రీ

## ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 19 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ లో లిసిర్లా హిల్స్ రోడ్ నెంబర్ 3 కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటర్నెట్ షాప్ ఆన్లైన్ సర్వీస్ సెంటర్ ని కంటన్మెంట్ కార్పొరేటర్ పద్మశ్రీ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాలనీవాసులు పెద్దలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారులి



# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

27వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతికి ఘనంగా జన్మదిన వేడుకలు



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై19 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ సిర్లాహిల్స్ కాలనీ లో 27వ డివిజన్ స్థానిక కార్పొరేట్ పసునూరి బిక్షపతి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది కాలనీ జాయింట్ సెక్రటరీ మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు బండిపెల్లి. సురేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది

# పదోన్నతి బదిలీపై వెళుతున్న టీచర్ల కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గా పనిచేసి పదోన్నతి,బదిలీపై వెళ్తున్న సందర్భంగా పాఠశాలలో టీచర్ల కు ఘన సన్మానం చేయడం జరిగింది. బదిలీపై వెళ్తున్న మేరీ,అనిల్ కుమార్ రెడ్డి ప్యాట్రిషియా,పద్మ టీచర్లను ఘనంగా సన్మానించడం జరిగినది.వారు చేసిన సేవలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డి నాగవరం ప్రదానోపాద్యాయులు గురువా రావు ప్రసంగిస్తూ ఉపాద్యాయులకు వృత్తి నిర్వహణలో పదోన్నతులు, బదిలీలు సర్వ సదారణమని వెళ్లిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్తగా వచ్చిన వారికి స్వాగత శుభాకాంక్షలుతెలియజేశారు.విద్యార్థుల పట్ల వారి చదువు పట్ల చూపించిన శ్రద్ధ చాలా గొప్పదని అన్నారు.అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్దిని విద్యార్డులు భాగా చదువుకొని ముందుముందు పెద్ద చదువులు చదివి ఉన్నత స్థానాలను సొంతం చేసుకోవాలని కోరారు.భాగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉన్నప్పుడే మేము చెప్పిన చదువుకు అర్థం ఉంటుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిది కె నర్సింహ్మా రెడ్డి పిఎస్టి నాగవరం,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కె ధనలక్ష్మీ, విద్యా కమిటీ మాజీ చైర్మన్ గట్టు సుధాకర్ టీచర్లుశివజ్యోతి ,గీతారాణి,రెవతి,ఎస్కే ఉస్మాన్, అంజయ్య,శ్రీలత, నిర్మాల రాణి, విజయ విద్యార్దిని విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,అల్వాల గ్రామవాస్తవ్యులు అయినటువంటి కుప్పా రమణమ్మ కి ఇటీవలే కంటి ఆపరేషన్ జరిగిందని గ్రామ పెద్దల ద్వారా తెలుసుకొని వారిని పరామర్శించి, వారికి అండగా ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి,మల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మల్ రెడ్డి లక్ష్మారెడ్డి,మల్ రెడ్డి సదాశివ రెడ్డి,వెంకట రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, అబ్దుల్ కరీం,వంగాల భాస్కర్ రెడ్డి,చామల జయంత్ రెడ్డి, నితిన్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# రైతు వేదికల దగ్గర రుణమాఫీ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలి: కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 19: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తాజా మాజీ ప్రజా ప్రతినిధులకు నమస్కా రములు. మన ప్రియతమా నాయకురాలు గౌరవ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, రైతు వేదికల దగ్గర రుణమాఫీ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తున్నామని,మన ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వములో రైతుల సంక్షేమమే ధ్యేయంగా, మన ప్రజా ప్రభుత్వం పని చేస్తుందనీ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ, తమ గ్రామాల్లో, మండలాల్లో, జిల్లా కేంద్రాల్లో ఉన్న రైతు వేదికల దగ్గర, రుణమాఫీ సంబరాల్లో భాగాస్వాములు కావాలని కోరుతున్నాను.

# సూర్యాపేట మార్కెట్ దడువాయిల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



బిఆర్టియు జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ,
దడువాయిల సంఘం అధ్యక్షులు నూకల మధుసూదన్ రెడ్డిల డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట: మార్కెట్ దడవాయి యూనియన్ జనరల్ బాడీ సమావేశం దడవాయి యూనియన్ అధ్యక్షులు నూకల మధుసూదన్ రెడ్డి అధ్యక్షతనమార్కెట్ లోని దడ వాయి ఆఫీస్ లో శుక్రవారం జరిగింది.

ఈ సమావేశం నుద్దేశించి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ, దడవాయి యూనియన్ అధ్యక్షులు నూకల మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దడవాయి లను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని,వ్యవసాయ మార్కెట్లను షెడ్యూల్ జాబితాలో చేర్చాలని, సాధారణ మరణానికి కూడ దడవాయి కార్మికులకు భీమా 5లక్షలు ఇవ్వాలని, ఐకేపీ కేంద్రం లో దాన్యం తూకంకు దడవాయి లకు అవకాశం ఇవ్వాలని, ప్రావిడెంట్ ఫండ్, ఇ స్ ఐ, సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.మార్కెట్ కార్మికులకు ఆగష్టు 15నాటికి యూనిఫామ్ ఇవ్వాలని ప్రభుత్వం ను కోరారు. దడవాయి కార్మికులు అందరు ఐఖ్యమత్యంగా ఉండి సమస్యలు పరిష్కరించు కోవాలని అన్నారు. ఈ సమావేశం లో యూనియన్ కార్యదర్శి ఎలూగురి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రేగట్టి సందీప్, కోశాధికారి శ్రీనివాస్ యూనియన్ నాయకులు కందుల రాఘవులు, భూపతి, శంబు లింగం,ఇమామ్, నాగేందర్, లింగస్వామి, వెంకటరత్నం, రాజు, సందు. శ్రీను, మాధంశెట్టి. శ్రీను ఎస్, కె రఫీ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోకండి



వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
వనపర్తి: ప్రజా గొంతుక

కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ , సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల మంజూరి కోసం దళారులను నమ్మి మోసపోకూడదని ఎక్కడ ఎలాంటి పైరవీ లేకుండా నేరుగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన శుక్రవారం వనపర్తి పట్టణం, వనపర్తి మండలంలోని. షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు వనపర్తి పట్టణానికి సంబంధించి 119 సీఎం రిలీఫ్ వనపర్తి మండలానికి సంబంధించి 69 సీఎం రిలీఫ్ ఫండ్ వనపర్తికి 38 కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అవినీతి రహిత పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు గత పాలకుల లాగా షాది ముబారక్ కళ్యాణ్ లక్ష్మి చెక్కుల కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఇంటి వద్దకే చెక్కులను తీసుకు వచ్చి అందజేస్తారని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాసులు పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన చరిత్ర కాంగ్రెస్ ది.



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన హరీష్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి హామీని నెరవేర్చిన చరిత్ర కాంగ్రెస్ అని లంబాడి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ హరీష్ నాయక్ అన్నారు. ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలో కోటి నాయక్ తండాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. గత ప్రభుత్వం రైతులను వ్యవసాయాన్ని విస్మరిస్తే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ రైతుల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతుందని కొనియాడారు. రైతు రుణమాఫీ చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి రెండుసార్లు అధికారులకు వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేయడంతో రైతులు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ గెలుపు ఖాయమని ప్రజలంతా కాంగ్రెస్ వెంటే ఉన్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ గెలవడం తధ్యమన్నారు. రైతు రుణమాఫీ తో రైతుల కళ్ళల్లో ఆనందం కనబడుతుందని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ అని మరోసారి రుజువైందన్నారు. కార్యక్రమంలో రైతులు మహిళలు పాల్గొన్నారు.

## పోలీసులు ముందస్తుగా ఇచ్చిన హెచ్చరికలను లెక్కచేయకుండా చేపల వేటకు వెళ్లిన వ్యక్తి గల్లంతు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి %ూ=% // వెంకటాపురం



పోలీసులు ప్రజాక్షేమం కోసం ముందస్తుగా పలు సూచనలు చేశారు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, వంకలు, గోదావరిలో చాపల వేటకు వెళ్ళద్దని పలుమార్లు వివిధ రూపంలో ప్రచారాలు చేశారు అయినప్పటికీ కొంతమంది పెడచెవిన పెట్టి ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు వెంకటాపురం మండలంలోని చేపల వేటకు వెళ్లిన వ్యక్తి గల్లంతైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలో ఇలా ఉన్నాయి వెంకటాపురం మండలం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వెంకటాపురం మండలం తానీపర్తి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే బాణాలు రాజు 40 గురువారం సాయంత్రం గోదావరి కి చేపల వేటకు వెళ్లారని శుక్రవారం మధ్యాహ్నం కి కూడా ఇంకాతిరిగి రావట్లేదని కుటుంబ సభ్యులు శుక్రవారం మధ్యాహ్నం గాలింపు చర్యలు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ప్రజాపాలన సేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్,ములుగు.

ములుగు జులై 19: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన, ప్రజా పాలన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు రాని దరఖాస్తు దారులు ప్రజాపాలన సేవా కేంద్ర ద్వారా, డేటాసవరణ ( కరెక్షన్ ) చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం గోవిందరావు పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసి, ప్రజా పాలన దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం విదితమే.పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు పొందలేక పోతున్న, అర్హులైన వారికి లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను కొనసాగిస్తోందని అన్నారు.ఈ నేపథ్యంలో కలెక్టర్ దరఖాస్తుదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని 10026 దరఖాస్తులను గ్రామపంచాయితీల వారీగా, డేటా తయారు చేసి గ్రామ పంచాయితిలలో ముందస్తు సమాచారం తెలిపి, సంబంధిత గ్రామాల్లో ఒక రోజు సేవా కేంద్రం ఏర్పాటు లోపాలను సవరించి, పరిష్కారానికి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలతో కూడిన దరఖాస్తుల సమగ్ర వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవ హరిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ సాజిదా బేగం, సీనియర్ అసిస్టెంట్ దుర్గేష్, జూనియర్ అసిస్టెంట్ ఇక్బాల్, ఆపరేటర్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారి ఎక్కడ??




ఎన్నడూ కనిపించని ప్రత్యేక అధికారి
వలిగొండ జులై 19 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలన గ్రామపంచాయతీ సర్పంచ్.ల పదవీకాలం పూర్తి అయినందున వెంటనే ఎన్నికలు జరపకుండా ప్రతి గ్రామపంచాయతీకి ఒక స్పెషల్ ఆఫీసర్.నునియమించడం జరిగింది. కానీ గ్రామాలలో నేటి వరకు ఏ ఒక్కరోజు కూడా గ్రామపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ వచ్చిన దాఖలాలు లేవు మరి ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను ఎందుకు పెట్టినట్లు వారి వల్ల ఏమి లాభం మరి పై అధికారులు స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో పర్యటిస్తున్నారా లేదా చూడాలి పర్యవేక్షణ చేయాలి అది ఏది లేకుండానే చూసి చూడనట్లు అధికారులు ఉన్నారు ఇప్పటికైనా గ్రామాలలో ప్రతి గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ వచ్చేలా చూడాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మరియు కార్మిక సమాఖ్య పిలుపు




ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

భోజన విరామ సమయంలో దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మరియు కార్మిక సమాఖ్య పిలుపునిచ్చింది.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉదాసీన వైఖరికి నిరసన తెలియజేస్తూ,న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా

2.. ఎనిమిదో వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించాలి.

2. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి.

3.18 నెలల కరువు భత్యం వెంటనే చెల్లించాలి. పూర్తి పెన్షన్ 15 సంవత్సరాలకు బదులుగా 12 సంవత్సరాలకు పునరుద్ధరించాలి.

4 .కారుణ్య నియామకాల్లో ఐదు శాతం పరిమితి తొలగించాలి.

5 .ప్రభుత్వ విభాగాల్లోని అన్ని ఖాళీలను భర్తీ చేయాలి. ఒప్పంద, పొరువు సేవల ఉద్యోగ విధానానికి స్వస్తి పలకాలి.

6.ఉద్యోగ మరియు కార్మిక సంఘాలతో ప్రజాస్వామ్య బద్దంగా వ్యవహరించాలి, సంయుక్త సంప్రదింపుల విధానాన్ని గౌరవించాలి.ఆయా ఉద్యోగ సంఘాల సమైక్యలను గుర్తించాలి ఎన్.ఎఫ్.పి, ఇస్రో సంఘాల రద్దు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలి. (ఆ) 15(1)%జ% నిబంధనలు ఉద్యోగ సంఘాలకు వర్తింప చేయరాదు.

7.ఒప్పంద /తాత్కాలిక ఉద్యోగుల నియామకాలను వెంటనే క్రమబద్ధీకరించాలి.

గ్రామీణ తపాలా /స్వత%శీ%త్ర ప్రతిపత్తి సంస్థల ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల హోదా కల్పించాలని లంచ్ హవర్లో హుజురాబాద్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ముందు ఉద్యోగులందరు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సర్కిల్ ప్రెసిడెంట్ శ్రీ ఊకంటి మహేందర్ గారు, బ్రాంచ్ ప్రెసిడెంట్ పి రవి గారు, శ్రీ అమర్నాథరెడ్డి పోస్ట్ మాస్టర్ గారు, బి తిరుపతి నాయక్ పిఫోర్ బ్రాంచ్ సెక్రటరీ ,మరియు ఉద్యోగులు రఫీ, రాజు, శ్రీనివాస్, నరేంద్ర చారి, సందీప్, హరీష్ ,సతీష్, స్వామీ,రాము, శివాజీ, రాజేష్, తదితరులు పాల్గొని భోజన విరామం కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి :ప్రజా గొంతుక



వనపర్తి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా ఈరోజు శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

## అర్హులైన ప్రతి రైతుకి రైతు రుణమాఫీ చేయాలి.



గృహ జ్యోతి పథకం పూర్తి స్థాయిలో అమలు చేయాలి,
ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి:

డిండి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు బుచ్చిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకి రైతు రుణమాఫీ అమలు చేయాలని అదేవిదంగా గృహ జ్యోతి పథకం పూర్తి స్థాయిలో అమలు చెయ్యాలని అన్నారు గుండ్లపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని అదేవిదంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు రానున్న రోజుల్లో పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనొద్దీన్,మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శులు తిప్పర్తి విజేందర్ రెడ్డి, బొల్లె శైలేష్,కార్యవర్గం సభ్యులు కేశవులు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,పట్టణ కార్యదర్శి లక్ష్మారెడ్డి,గోవర్ధన్,సలీం, శ్రీను, వెంకటయ్య ,నరసింహ, రాము, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజా గొంతుక /ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి /బొమ్మలరామారం

కాంగ్రెస్ పార్టీ పాలనలోనే రైతులందరూ సంతోషంగా జీవిస్తారని మండల ఫిషర్మెన్ కమిటీ చైర్మన్ ,తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనకరాజు అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం ఏకతాటిగా రెండు లక్షల రుణమాఫీ మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రైతు రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులందరితో చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే ఏకతాటిగా రైతు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి తెలంగాణ ప్రజలందరికీ న్యాయం చేసిందని అలాగే ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి రైతుల కష్టాలను తీర్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాశనమైన వెంకటేష్, తునికి మహేష్, పాశం బాలకృష్ణ, కూర కృష్ణ, వర్తియా సుధాకర్, సాయికిరణ్, వెంకటేష్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

# కలిసి పని చేద్దాం శాంతి భద్రతలను కాపాడుదాం

వనపర్తి :ప్రజా గొంతుక



జిల్లా ఎస్పీ గిరిధర్ ని కలిసి సన్మానించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి జిల్లా ఎస్పీ గా మీరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా నేను సమన్వయంతో కలిసి పని చేస్తూ శాంతి భద్రతలను కాపాడదామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్పి గిరిధర్ తో ఆయన శుక్రవారం సాయంత్రం సమావేశమయ్యారు సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో "లా అండ్ ఆర్డర్" పరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘనపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగల్ విండో అధ్యక్షుడు సాయిచరణ్ రెడ్డి లు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ వాగ్దానాన్ని అమలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రైతుల పక్షాన కొలుకులపల్లిలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే..
కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని రైతన్నల పక్షపాతి పాలమూరు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించి అమలు చేస్తున్న ఘనత రేవంత్ కి దక్కిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మాడుగుల మండలంలోని కొలుకులపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి, మదర్ డైరీ మాడుగుల మండల చైర్మన్ బొజ్జ సాయి రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పినప్పటికీ .ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు వస్తాయని తెలిసినప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ చేసి చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచారని అన్నారు. తెలంగాణ విచ్చే విషయంలో ఆనాడు పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయం తీసుకొని తెలంగాణ ఇచ్చారని గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం అని రాహుల్ గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం మన బాధ్యతగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని ఆయన అన్నారు.అందులో భాగంగా మొదటి విడతగా 7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి పంద్రా ఆగస్టులో రూ.2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాడుగుల మండలంలోని ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పార్టీల కతీతంగా రైతులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు డొనేషన్ చేసిన దాసరి ఉష



ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :

బిఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ నాయకురాలు దాసరి ఉషా పుట్టిన రోజు సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు 5 వేల రూపాయల నగదు ఇచ్చిన దాసరి ఉష ఈ కార్యక్రమంలో మాచర్ల బబ్లూ, నరసయ్య, శ్రీను, జనగం చిన్ను ,హనీ బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో చైర్మన్ కు పుష్ప గుచ్చం అందజేత.



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి

శుక్రవారం రోజున హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో పేర్కొన్న ఆరు గ్యారంటీ పథకాల్లో ఒకటైన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని ప్రారంభించి మొదటి విడతగా లక్ష లోపు బకాయిలు ఉన్న దాదాపు 11.08 లక్షల మంది రైతులకు 6,098 కోట్ల రూపాయలను మాఫీ చేసిన శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో చైర్మన్, రాష్ట్ర ఐ. టి , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కలిసి పుష్ప గుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలిపిన జాతీయ వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు , న్యాయవాది ఇనుముల సతీష్.

## రుణ మాఫీ సంబరాలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల రైతులు రుణ మాఫీ అయిన సందర్భంగా రైతులు ఆనందోత్సహాలలో మునిగి పోయారు రైతులు ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన రైతులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

## వనమహోత్సవం లో మొక్కలు నాటిన అధికారులు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణంలో రష్మీ ధర్ తేజ బి.ఎడ్ కాలేజ్ సమీపంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జడ్.పి.పి డిప్యూటీ సి.ఈ.ఓ సూపర్వైజింగ్ ఆఫీసర్ లోకల్ బాడీస్ రఘువరన్ పాల్గొని స్వయంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జడ్.పి.పి డిప్యూటీ సి.ఈ.ఓ సూపర్వైజింగ్ ఆఫీసర్ లోకల్ బాడీస్ ఏం.రఘువరన్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ,సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హరితహారం కోఆర్డినేటర్ హేమంత్ మరియు వార్డ్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుణమాఫీ విషయం లో రైతులు అప్రమత్తంగా ఉండాలి :ఎస్సై మాధవరెడ్డి




కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీని అదనుగా తీసుకొని సైబర్ నేరస్థులు బ్యాంకుల పేరుతో, వాట్సాప్ ప్రొఫైల్ ఫోటోలో బ్యాంకు లోగో లతో వాట్సాప్‌లో బ్లూ కలర్ లో కొన్ని మోసపూరితమైన లింకులు పంపి మోసాలకు పాల్పడుతున్నారు.అటువంటి వారి పట్ల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి పట్టణ ప్రజలకు స్థానిక ఎస్సైమాధవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎవరైనా వ్యక్తులు సైబర్ నేరగాల్లు పంపిన లింక్‌లు టచ్ చేసిన లేక డౌన్లోడ్ చేసుకున్న వారి వాట్సాప్ సైబర్ నేరగాళ్ల కంట్రోల్‌కు వెళ్లి పోతుందన్నారు. అంతే కాకుండా కాంటాక్ట్‌లో వున్న ప్రతి ఒక్కరికి మనం పంపినట్లే తప్పుడు మెసేజ్ వెళ్తున్నదన్నారు. తద్వారా మీకు తెలిసిన వాళ్ల నుంచి మీ పేరుతో డబ్బులు పంపించమని వాట్సప్ ద్వారా కోరుతున్నారని తెలిపారు. గుర్తు తెలియని బ్లూ కలర్ లింకులను గాని లేదా ఏపీకే ఫైల్ కానీ డౌన్లోడ్ చేసుకుంటే, సైబర్ నేరస్థులు మీ గూగుల్, ఫోన్ పే యూపీఐ ఐడీల ద్వారా మీకు తెలియకుండానే డబ్బులు దోచేసే ప్రమాదం ఉందన్నారు. ఏపీకే ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యొద్దన్నారు. ఏదైనా కారణంతో వాట్సాప్ అకౌంట్ పనిచేయకుంటే వెంటనే వాట్సాప్ అప్లికేషన్‌ని డిలీట్ చేసి మళ్ళీ కొత్తగా డౌన్లోడ్ చేసుకొని ఆక్టివేట్ చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ సైబర్ మోసాలకు గురి అయితే ఎప్పుడైనా వెంటనే 1930 కు కాల్ చేసి రిపోర్ట్ చేయాలన్నారు. నేరం జరిగిన తర్వాత ఎంత త్వరగా పై నెంబర్ కి కాల్ చేసి రిపోర్టు చేస్తే అంత త్వరగా డబ్బులు సైబర్ చేతిలో పడకుండా కాపాడే అవకాశం ఉంటుందని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

## వర్షాలతో ఇబ్బంది పడుతున్న రహదారులను పరిశీలించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్



మంచిర్యాల జిల్లా ప్రజా గొంతుక న్యూస్ చెన్నూరు నియోజకవర్గం శుక్రవారం ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి.కోటపల్లి మండలంలోని నక్కలపల్లి లోతు వాగు వంతెనను పరిశీలించినారుగత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీ వరద రావడంతో కొట్టుకు పోయిన లోతు వాగు వంతెనఆర్ అండ్ బీ అధికారులతో కలిసి సమీక్షించి వెంటనే వంతెన మరమ్మత్తులు చేపట్టాలని మండలంలోని నక్కలపల్లి, రాజారాం, ఎదుల బంధం గ్రామాలకు అటవీ శాఖ అనుమతులు లేక రోడ్లు, వంతెన పనులు నిలిచిపోయాయి ఆర్ అండ్ బీ అధికారులను అటవీశాఖ అధికారులతో మాట్లాడి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కావాలనే కొందరు బీజేపీ నాయకులు తన పై బురద జల్లుతున్నాను.బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే డిల్లి వెళ్లి కేంద్రం నుండి అటవీ అనుమతులు తీసుకురావాలి.13 లక్షల రూపాయల అంచనా నిధులతో మంగళవారం వరకు వంతెన మరమ్మత్తు పనులను ప్రారంభిస్తాం చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే డిల్లి వెళ్లి కేంద్ర మంత్రులతో మాట్లాడడం జరిగిందనినేను ఏ రోజూ కూడా మంత్రి పదవి కావాలని కోరలేదు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాను పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రారంభమైనఐక్యత ఫౌండేషన్ఉచిత కంటి వైద్య శిబిరంలి





కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ఈరోజు ఉదయం వెల్దండ ఎ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో నందు ఫౌండేషన్ ముఖ్య అతిథిగా గౌరవ అధ్యక్షుడు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మరియుఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ,ఈ ఉచిత కంటి వైద్య శిబిరంఈరోజు అనగాతేది జూలై 19 నుండి 27 వరకు(తొమ్మిది రోజుల పాటు)కొనసాగుతుంది అనినియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని,ఈ కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలతో పాటు,కంటి శు క్లాలకు కూడా సర్జరీ చేయడం జరుగుతుంది అనిఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గ ప్రాంత పేద ప్రజలకోసం ప్రముఖ వైద్య నిపుణులు శంకర నెత్రలయ వారిని అందుబాటులోకి తీసుకురావడం జరిగింది,ప్రతి నిరుపేద కుటుంబానికి ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఈ సంధ్భర్భంగా తెలియజేశారు.ఈకార్యక్రమంలో,ముఖ్య అతిథిగా ఐక్యత పౌండేషన్ గౌరవధ్యక్షుడు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి తో పాటు,ఎగ్జిక్యూటివ్ మెంబర్ వర ప్రసాద్ రెడ్డి శంకర నేత్రాలయా మెంబర్ అరుణ్ కుమార్ మరియు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రచ్చశ్రీరాములు,వెంకటరెడ్డి,నరేందర్ గౌడ్,ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య,రమేష్ నాయక్, కొండల్ యాదవ్,అభినవ్ రెడ్డి,యూసఫ్ బాబా, గణేష్,శ్రీపతి, ,శేఖర్,తిరుపతి, పుల్లారెడ్డి,కొండల్ రెడ్డి,మల్లేష్, హస్సన్,విజయ్,శ్రీను,శివ నాగిళ్ల,శివ కాకి,మల్లేష్ నాయక్,శ్రీను,రఘు, అల్లాజీ,లక్ష్మణ్,తరుణ్ స్వామి,రాహుల్,మహేష్,కళ్యాణ్,భాస్కర్ లతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 267 మంది అభ్యర్థులు డీఎస్సీ పరీక్షకు హాజరు...

డి.ఈ.ఓ –డి.మాధవి.
ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :

జిల్లాలో రెండవ రోజు డిఎస్సీ పరీక్షకు 267 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం జరిగిన ఉపాధ్యాయ నియామకాల డీఎస్సీ పరీక్షకు మొత్తం 275 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 267 మంది అభ్యర్థులు హాజరయ్యారని, మంథని జేఎన్టీయూలో 100 మంది అభ్యర్థులకు 99 మంది అభ్యర్థులు, పెద్దపల్లిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో 85 మంది అభ్యర్థులకు 81 మంది అభ్యర్థులు, ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 90 మంది అభ్యర్థులకు 87 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యా శాఖ పరంగా ఒక అబ్జర్వర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, శుక్రవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డి.ఈ.ఓ. ఆ ప్రకటనలో తెలిపారు.

# అల్పాహార కార్యక్రమం వెంటనే పునరుద్ధరించాలి

ప్రజా గొంతుక/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/బొమ్మలరామారం




విద్యార్థుల అల్పాహార కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నే శ్రీధర్ అన్నారు . శుక్రవారం మండలంలోని మర్యాల గ్రామ పాఠశాల గేటు ముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన అల్పాహార కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గత ప్రభుత్వం ముఖ్యమంత్రి అల్పారా కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా మర్యాల గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగులో పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను అభ్యసించేందుకు అనువుగా ఉండేది కానీ 2024 విద్యా సంవత్సరం నుండి ఈ పథకాన్ని విద్యార్థులకు అందించడం లేదని వాపోయారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద విద్యార్థుల నోటికాడి ముద్దను లాక్కోవడం విడ్డూరం అని ఎద్దేవా మర్యాల గ్రామానికి చుట్టుముట్టు ఉన్న సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిజన తండాల నుండి ఎంతోమంది విద్యార్థులు నడుచుకుంటూ వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు.విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని టిఆర్ఎస్ యువజన నాయకులు మరియు టిఆర్ఎస్ నాయకులు విద్యాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అన్నారం గణేష్, కూకుట్ల శ్రీశైలం మాజీ వైస్ ఎంపీపీ అనితఈశ్వర్,సోషల్ మీడియా కన్వీనర్ కోంద్ర సాయికుమార్ , మచ్చ శ్రీనివాస్, బాల్ సింగ్ నాయక్, టీఆర్ఎస్వీ అధ్యక్షులు, మండల నాయకులు ప్యారారం రాములు, చట్ల మల్లేశం , సంఘీ పరశురాములు గ్రామ యువజన విభాగం అధ్యక్షులు, పాములపర్తి రాంబ్రహ్మ పులిమామిడి శ్రీనివాస్ చారి, సందగళ్ళ నవీన్, దొడ్డి భాస్కర్, ప్యారారం అనిల్ తోముకుంట సాయికుమార్, కొంద్ర బాను, జిమ్మిలాల్ నాయక్, బాల్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్మన్,ఆరుగురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కోరుట్ల కాంగ్రెస్ లోకి భారీగా చేరికలతో ఫుల్ జోష్ లో ఉన్న విషయం తెలిసిందే.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలో వచ్చిన నుంచి సీఎం రేవంత్ రెడ్డి సమర్థ నాయకత్వంలో ఆరు గ్యారంటీల అమలు, రెండు లక్షల రుణమాఫీ అమలు,పలు విప్లవాత్మక నిర్ణయాలు,తదితర అంశాల ప్రాతిపదికగా మరియు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల ప్రజల్లో వస్తున్న స్పందన వల్ల కాంగ్రెస్ కు ఆకర్షితులు అయి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుల నాయకత్వంలో పని చేసేందుకు, కోరుట్ల పట్టణ సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేసేందుకు,ప్రజా ప్రభుత్వ రథసారథి సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి ధీపా దాస్ మున్షి, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా,జువ్వాడి సోదరుల సమక్షంలో కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, కోరుట్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనిల్,మరియు ఆరుగురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు అనగా యాటం పద్మ , సజ్జు భాయ్,గంధం గంగాధర్, బద్ది సుజాత మురళి, జిందం లక్ష్మి నారాయణ, ఫర్ హాత్ బేగం అబ్దుల్ రహిమ్ లు గాంధీ భవన్ లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.. వీరి చేరిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో తండ్రి,కొడుకులు తప్ప ఎవరూ మిగిలేల లేరని పలువురు స్థానికంగా చర్చించుకుంటున్నారు. రానున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో సింహ భాగం స్థానాల్లో కాంగ్రెస్ విజయ దుందుభి ఖాయమని కాంగ్రెస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.....

# గోదావరి ప్రభావం పెరిగింది ప్రజలు అధికారులు అప్ర మత్తంగా ఉండాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నె:6309842395. 08717-293246 ఏర్పాటు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 19: గోదావరి ప్రభావం పెరిగింది ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.శుక్రవారం ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్ట మరమ్మతు పనులను, దొడ్ల, కొండాయి బ్రిడ్జి గోదావరి వరద ఉధృతి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 65 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని, వచ్చే మూడు రోజులు భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన దృష్ట్యా, మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు, ఎంపీడీఓలు, ఎం పి ఓ లు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఐదు మండలాల్లో 80 ముంపు ప్రాంతాలను గుర్తించామని, చెరువులు, వాగుల దగ్గర ఉన్నటువంటి సుమారుగా 1000 నుండి 2000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని తెలిపారు. వరద ముంపుకు గురవుతున్న వాజేడు ,వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాలలో 135 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. దీనితోపాటు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో లక్నవరం నుండి రెండు బోట్లను సమ కూర్చుకున్నామని అదేవిధంగాఎన్డీ ఆర్ఎఫ్ టీం తో పాటు, నాలుగు బోట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.గోదావరి పరిహార ప్రాంతాల లోని, గ్రామాలకు గోదావరి జలాలతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నూతన పరిజ్ఞానంతో కరకట్ట నిర్మాణంలో చేపట్టడం జరుగుతుందని, ప్రస్తుత సమయంలో ఎగువేల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిన దృశ్య ముంపు గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత పక్షం రోజుల క్రితమే మంత్రి సీతక్క తో కలిసి కరకట్ట నిర్మాణ పనులను పరిశీ లించడం జరిగిందని, దానికి సంబంధించిన పనులు ప్రారంభించడానికి అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారని, నూతన పరిజ్ఞానంతో నిర్మించే ఈ పనులు శాస్త్రంగా ఉండబోతు న్నాయని అన్నారు.జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా, వారికి నెలకు సరిపడే నిత్యవసర వస్తువులను సిద్ధం చేశామని, అత్యవసర సమయాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి బోట్లను ఏర్పాటు చేయడమే కాకుండా, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను నియమించామని ఆయన తెలిపారు. వీటితోపాటు అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో కరకట్ట కొట్టుకపోకుండా, నూతన నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని, రానున్న రోజులలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా, గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, సూచిక బోర్డు ఎర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించా లని జిల్లా కలెక్టర్ సూచించారు.వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమయ మయ్యే ప్రాంతాల సమస్య కు, సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలనికలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి సి ఎస్ ఓ రాంపతి, ఇర్రిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, కాంట్రాక్టర్, తహసిల్దార్ జగదీష్, ఎంపి డి ఓ రాజ్య లక్ష్మి, ఎంపి ఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టీ జే యూ ఆధ్వర్యంలో జర్నలిస్టులకి ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీ జే యూ ) కార్యాలయంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో డాక్టర్ సుమంత్ కంటి హాస్పిటల్ సహకారంతో ఈ నెల 21న ఆదివారం రోజున నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వియోగం చేసుకోవాలని అన్నారు . జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఏదైనా కంటి సమస్యలు ఉన్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పరీక్షల అనంతరం డాక్టర్ సూచన మేరకు కంటి అద్దాలు , మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు . సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1 గంటల వరకు డాక్టర్ విజయ్ భార్గవ్ హాస్పటల్ పక్కన, మీనా నగర్ భువనగిరిలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు పొన్నగాని సతీష్ గౌడ్ , గుర్రం సురేష్, దంతూరి సుమలత తదితరులు పాల్గొన్నారు .

# మంచిర్యాల జిల్లాలో గంజాయి రవాణా అమ్మకం కేసులలో ఉన్న వారికీ కౌన్సిలింగ్.

తమ నేర ప్రవృత్తిని మార్చుకోక పోతే ఉపేక్షించే లేదు.. పీడీ యాక్ట్ తప్పదు: డీసీపీ ఎ. భాస్కర్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం డిసిపి కార్యాలయంలో యం.శ్రీనివాస్, ఐ.పి.యస్.,(ఐ.జి.పి.) కమిషనర్ ఆఫ్ పోలీస్, రామగుండం ఆదేశాల తో , మంచిర్యాల జిల్లా డీసీపీ ఏ భాస్కర్ గత మూడు సంవత్సరాల నుండి గంజాయి అక్రమ రవాణా అమ్మకం చేసినటువంటి వ్యక్తులను మంచిర్యాల డి.సి.పి., కార్యాలయము కి పిలిపించి వారి కుటుంబ సభ్యుల సమక్షములో కౌన్సిలింగ్ నిర్వహించి ఇక ముందు ఇలాంటి నేరాలు చేయకూడదని హెచ్చరించడం జరిగినది. మరియు ఇట్టి వ్యక్తులపై హిస్టరీ షీట్ నమోదు చేయడం జరిగినది. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలలో భాగంగా, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, గంజాయి కేసులలో ఉన్నటువంటి నేరస్తులపై నిరంతర నిఘా ఉంచి, మంచిర్యాల జిల్లా పరిధిలో గంజాయి అనేది పూర్తి స్థాయిలో నిర్మూలన చేయడంలో భాగంగా ప్రత్యేక నిఘాతో పాటు గతంలో ఎన్డీపీఎస్ కేసుల్లో ఉన్న నేరస్థుల కదలికలను గమనిస్తూ ప్రత్యేక బృందం ఎప్పుడు ఉంటుందన్నారు. ఒకవేళ ఎవరైనా తిరిగి తమ నేర ప్రవృత్తిని మార్చుకోక మరల ఇలాంటి నేరాలు చేసినచో వారి పై పి.డి.యాక్టు కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది. సాధారణ పి.డి.యాక్టు లో ఒక సంవత్సరం జైలు శిక్ష ఉంటుంది, కానీ పి ఐ టి ఎన్ డి పి ఎస్ పి.డి.యాక్టు లో రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుంది. మంచిర్యాల జోన్ పరిధిలో గంజాయి రవాణా, అమ్మకాలు వినియోగం జరుగకుండా చూడాలని అధికారులను డీసీపీ ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమము లో మంచిర్యాల, బెల్లపల్లి ఎసిపి లు శ్రీ ఆర్. ప్రకాష్, శ్రీ ఎ. రవికుమార్ మరియు సీఐలు యస్.ఐ.లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్లు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ.పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

ప్రజా గొంతుక ప్రతినిధి / డిండి:



రైతు రుణమాఫీపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.రుణమాఫీ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు ఎడ్ల బండ్లు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. రుణమాఫీ సందర్భంగా రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బాలు నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల కార్యకర్తల అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ రైతు రుణమాఫీపై ఏకకాలంలో రుణమాఫీ చేయడంతో ప్రతిపక్షాలకు మతి భ్రమించిందని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ పంటరుణాల మాఫీ అసాధ్యమని ప్రతిపక్షాలు మాట్లాడినా.సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణం చేసి మరీ గడువుకు ముందే రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నాడని అన్నారు పాలనా పగ్గాలు చేపట్టిన 8 నెలల్లోనే అసాధ్యమన్న దాన్ని సుసాధ్యం చేశారని అన్నారు గురువారం లక్ష వరకు రుణమాఫీ కావడం జరిగిందని త్వరలో మిగతా రుణమాఫీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల జనాలు రైతులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో భూములు కోల్పోయిన రైతులకు పట్టాలు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు అలాగే మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశలో ఉంటానని అన్నారు అంగడి బజార్ నుండి అగ్రికల్చర్ వరకు బీటీ రోడ్డు వేసి లైటింగ్ వేయిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# చేర్యాల మార్కెట్ చైర్మన్ గా నల్లనాగుల శ్వేత



ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన నల్లనాగుల శ్వేత వెంకటాచారి, కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశామని, కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి, చేర్యాల మార్కెట్ చైర్మన్ గా, నియమించారు, అనంతరం శ్వేత వెంకటాచారి మాట్లాడుతూ, మాకు మార్కెట్ చైర్మన్ గా, నియమించినందుకు, జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి, కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ పదవితో మాకు మరింత బాధ్యత పెరిగిందని, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లాను మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు, రైతు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి వారికి అండగా ఉంటామని చైర్మన్గా ఎన్నికైన శ్వేత వెంకటాచారి అన్నారు,

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కార్యకర్త కుటుంబానికి అండగా జంగిటి విద్యానాథ్

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వాపూర్,గ్రామంలో అనారోగ్యంతో మరణించిన నిమ్మ రాజిరెడ్డి భౌతికకాయానికి జంగిటి విద్యనాథ్ నివాళు లర్పించి ఆర్థిక సాయం అందించారు .అనంతరం ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల సంతోష్ రెడ్డి , మాజీ ఎంపీపీ అరగొండ పరుశరాములు, సీనియర్ నాయకులు నిమ్మ సంజీవరెడ్డి, నిమ్మ బాల్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు నిమ్మ శ్రవణ్ కుమార్ రెడ్డి, శిర్ర కరుణాకర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# వాస్విక్, ఫౌండేషన్ సేవలకు అవార్డులు




ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగాం జిల్లా బచ్చన్నపేట వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, ఉప్పలాంచి హేమంత్,కి వాస్విక్ ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో చేస్తున్న సేవలను గుర్తించి ఢిల్లీకి చెందిన నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్, వారు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైరింగ్ యూత్ అఫ్ ఇండియా, అవార్డ్స్ నీ డిల్లీ లోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వేదికగా అందించారు,అనంతరం ఫౌండేషన్ ఛైర్మెన్ నరేష్ కుమార్ మాట్లాడుతూ తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకి ఎంపిక చేసినందుకు ఆనందంగా ఉందని తెలిపారు,అనంతరం వాస్విక్ ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు వరించడం ఆనందంగా ఉందని దీనితో సమాజంపట్ల మరింత బాధ్యత పెరిగిందని తెలుపుతూ బాధ్యతగల ఈ దేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితంలో పదిశాతం సమయాన్ని గాని,పదిశాతం సంపదని గాని సమాజ శ్రేయస్సుకై వెచ్చించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.